# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

అప్పటికి గంటనుంచి రోడ్డువైపే చూస్తూ కూర్చున్నాడు చిన్నా. రోజూ ఈ టైంకి సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ బైక్ మీద ఝుూమ్మంటూ వెళ్ళే సుధీర్‌ని ఆరాధనగా చూస్తూ కలల్లో తేలిపోవడం ఒక అలవాటుగా మారిపోయింది చిన్నాకి. ఇవాళింకా సుధీర్ రాలేదెందుకో. అందుకే ఎదురు చూస్తూ కూర్చున్నాడు. పోనీ రోడ్డుకు ఈ వైపునించి వచ్చే సుధీర్ రాక పోతే పోయాడు. అటు వైపునుంచి వచ్చే స్కూటీ అక్క కూడా రాలేదేంటి? అనుకున్నాడు.

అంతలోనే రయ్యిమంటూ స్కూటీ మీద వస్తూ కనబడింది అక్క. ఆ అక్క ఎంత బాగుంటుందో? అటూ ఇటూ క్లిప్పులు పెట్టి విరబోసినట్టుగా వదిలేసిన జుట్టుతో స్పీడ్‌గా స్కూటీ మీద వెళ్ళే ఆ అక్క చేతిలో కూడా సెల్‌ఫోన్ ఉంటుంది. అదే...అదే ఆమెలో చిన్నాని ఆకట్టుకున్న అంశం. సెల్‌ఫోన్‌లో బిజీగా మాట్లాడుతూ అదే సమయంలో స్కూటీ నడుపుతూ పోయే ఆమెను చిన్నా మనసులోనైనా అభిమానంగా అక్క అనుకునేలా చేసినే అంశం అదే. ఆమె వెళుతున్నంతసేపూ కళ్ళార్పకుండా అటే చూస్తూండిపోయాడు.

"ఒరే చిన్నా! ఎంతసేపలా ఆ వీధిగుమ్మంలో కూర్చుని రోడ్డువైపు చూస్తావు? స్కూల్‌నుంచి వచ్చిందగ్గర్నుంచి రోడ్డుమీద వచ్చేపోయేవాళ్లని చూడ్డంతోనే పొద్దుపుచ్చుతావా... లేక కాసేపు చదువుకునేదేమైనా ఉందా?'' తల్లి అరుపులకు ఈ లోకంలోకి వచ్చి అక్కడ్నించి కదిలాడు.

చిన్నా గదిలోకి వెళ్ళి తన స్కూల్ బ్యాగ్ తీసుకుంటుంటే అమ్మ సణగడం వినిపించింది.



## వికటించిన వినోదం

-మావూరు విజయలక్ష్మి

## రేటు

''ఒక్క నిముషంలోనే మీకు ఫొటో కాపీ ఇస్తాం'' చెప్పాడు ఫొటోగ్రాఫర్.

''ఒక కాపీ రేటెంత?'' అడిగాడు సుబ్బారావు.

''ఇరవై రూపాయలు'' చెప్పాడు ఫొటోగ్రాఫర్.

''మూడురోజుల తరువాత ఇచ్చే ఫొటోకే ఐదు రూపాయలు తీసుకుంటుంటే ఒక్క నిమషానికి ఇచ్చేదానికి ఇంత రేటా?'' ఆశ్చర్యపోయాడు సుబ్బారావు.

## ధ్యానం

''నువ్వు బయట తిరిగేటప్పుడు తప్ప ఇంట్లో వున్న సమయంలో ధ్యానంలో ఉంటావెందుకు?'' అడిగాడు రామారావు.

''ధ్యానంలో కూర్చోకపోతే నేను మా ఆవిడ పనులు చేయడమేకాదు, అనవసరంగా ఆమె నన్ను తిడుతూ వుంటుంది. అందుకని...''

**-పి.వి.కృష్ణారావు** (కడప)


## వంట

''నాకు మీ అన్నయ్యతో పెళ్లి కాకముందు కలెక్టర్, ఇంజనీర్ సంబంధాలు వచ్చాయి తెలుసా'' అంది పంకజం పక్కింటి మీనాక్షితో.

''మరెందుకు వాళ్లను కాదని గుమస్తా ఉద్యోగం చేసేవాడిని పెళ్లి చేసుకున్నావు?''

''ఏం చేయను. వంట చేయడం వాళ్లకు రాదు. అందుకని వంట వచ్చిన ఈయన్ని పెళ్లి చేసుకున్నాను'' చెప్పింది పంకజం.

**-గోపాల్ శ్రీహరి** (పాకాల)




"సాయంత్రమయ్యేసరికి రోడ్డుకు కళ్ళప్పగించి కూర్చుంటాడు చదువూ, సంధ్యా లేకుండా. రోజూ చూసిన జనాలే, చూసిన రోడ్లే అయినా అంత దీక్షగా ఏం చూస్తాడో మరి! విసుగనిపించదో ఏంటో?"

"విసుగా" అమ్మ మాటలకు నవ్వొచ్చింది.

తను రోడ్డువైపు ఎందుకు చూస్తాడో? ఎవర్ని చూస్తాడో... తనక్కావలసిన దృశ్యం కళ్ళబడగానే తనెంత పులకించిపోతాడో అమ్మకేం తెలుసు. విసుగట...విసుగు.. ఛ...అమ్మకేం తెలీదు అనుకుంటూ పుస్తకం తెరిచి ఒళ్ళో పెట్టుకున్నాడు. కళ్ళయితే పుస్తకాన్ని చూస్తున్నాయి గానీ చిన్నా మనోనేత్రం మాత్రం బైక్‌మీద ఝుమ్మంటూ వచ్చే సుధీర్ రాక మీదే ఉంది. తనెప్పటికైనా సుధీర్‌లా చేతిలో సెల్ ఫోన్‌తో బైక్‌మీద ఝుమ్ ఝుమ్మంటూ తిరగాలి. సుధీర్ ప్లేస్‌లో తననూహించుకుంటే ఓహ్! ఎంత బావుంది. కలల ప్రపంచంలో తేలిపోసాగాడు చిన్నా.

"ఇంతలో..ఛ...ఛ...పిదపకాలం...పిదపకాల మనీ... పిదపకాలం, పిదపబుద్ధులు.. రాన్రాను బొత్తిగా మంచీ చెడ్డా, పద్ధతీ, పాడూ లేకుండా పోతున్నాయి. అయినా వీళ్ళననేం లాభంలే. వీళ్ళనిలా గాలికొదిలేసిన వీళ్ళ అమ్మ, బాబుల్ననాలి" సణుక్కుంటూ వచ్చింది బామ్మ.

"ఏమయిందత్తయ్యా? ఎవరిమీద కోప్పడుతున్నారు?"లోపల్నుంచి వస్తూ అడిగింది అమ్మ.

"ఇంకెవరు... ఆ జులపాలెగరేసుకుని మోటారు బండి మీద తిరుగుతుండే ఆ వీధి చివరుండే పిల్ల... ఆ పిల్ల..."

"ఆ...ఆ పిల్ల మిమ్మల్నేవయినా బండితో గుద్దేసిందా ఏం?" కంగారుగా ముందుకొస్తూ అడిగింది అమ్మ.

"లేదులే కంగారుపడకు. కొద్దిలో తప్పిపోయిందిగానీ లేకపోతే అంతపనీ జరిగేదే. పైగా కాస్త చూసుకుని బండి నడపొచ్చు కదా అన్నానని "బామ్మగారూ ముసలమ్మలు మీకు రోడ్డుమీద ఏం పనండీ" అంటూ వెక్కిరిస్తూ పోయింది" ఉక్రోషంగా అంది బామ్మ.

బామ్మ ఉక్రోషాన్ని చూసి అమ్మకు నవ్వొస్తోంది గానీ నవ్వితే బామ్మ ఇంకా ఉడుక్కుంటుందని నవ్వాపుకుంటూ "మర్యాద లేకుండా పోతోంది ఈ కాలం పిల్లలకు. బొత్తిగా పెద్దవాళ్లంటే మర్యాదలేకుండా పోతోంది. ఏం చేస్తాం... అంతా కాలమహిమ" అంది.

"ఆ...కాలమహిమ..అంటూ కాలం మీదకు తోసేయడం ఎందుకు? ఈ కాలం అమ్మాబాబులు పెంపకాలెలా ఉంటున్నాయని చెప్పు" సాగదీస్తూ అంది బామ్మ.

"ఏంటి పిన్నిగారూ! ఎవరిమీద కోప్పడుతున్నారు మా వదిన మీదేనా. మిమ్మల్ని సరిగ్గా చూసుకోవడం లేదా ఏంటి? ఏదైనా నాతో చెప్పండి మీ తరపున వదినను నేను దుమ్ము దులిపేస్తాను" అమ్మ వైపు నవ్వుతూ చూస్తూ అంది అప్పుడే వచ్చిన సుధీర్ వాళ్లమ్మ.

"నీ దయ వల్ల నా కోడలితో నాకెలాంటి బాధా లేదే తల్లీ!" తన సహజధోరణిలో అంది బామ్మ.

"మరింకెవరిమీద పిన్నిగారూ ఆ కోపం...!"

"ఎవరిగురించని చెప్తాంలే! ఈకాలం కుర్రకారూ అలా ఉన్నారు. వాళ్ళ పెంపకాలూ అలాగే ఏడుస్తున్నాయి" అంది బామ్మ శ్లేషగా.

"ఎవరిమీదైతే ఏంగానీ మొత్తం మీద చాలా కోపంగా ఉన్నారు" అంది సుధీర్ వాళ్లమ్మ.

"లేదులే వదినా.. ఈ వీధి చివర ఉండే స్కూటీ పిల్ల అత్తయ్యగారి డ్యాష్ ఇవ్వబోయిందట పైగా నిర్లక్ష్యంగా మాట్లాడిందిట" చెప్పింది అమ్మ.

"అదా సంగతి... దానికింతలా వర్రీ అయిపోవాలా పిన్నిగారూ" తేలిగ్గా అందావిడ.

"ఏంటీ...ఇది తేలిగ్గా వదిలేసే విషయమా?" బామ్మకి మళ్ళీ కోపం ఎక్కువవుతోంది.

"లేదులెండి పిన్నిగారూ! వాళ్ళ సరదా వాళ్లది. ఈకాలం పిల్లలు మనలా ఉండాలంటే ఉంటారా చెప్పండి. అయినా వాళ్ళ సరదాలు మాత్రం ఎంత కాలం ఉంటాయి. కాస్త బాధ్యతలు మీదపడితే ఇవేవీ ఉండవు. ఈ కాస్త కాలం కూడా వాళ్లని అదుపులో పెట్టేయాలని చూస్తే ఇక వాళ్ళు అనుభవించేదెప్పుడు చెప్పండి..." అంది ఆంటీ.

"భలే..భలే... ఆంటీ భలేగా చెప్పింది. అంతే. అలాగే చెప్పాలి బామ్మకి. లేకపోతే తన అభిమాన అక్కను తిడుతుందా" సరదా పడిపోయాడు సంభాషణంతా వింటున్న చిన్నా.

"అనుభవిస్తారు.. అనుభవిస్తారు.. రేపు జరగరానిదేదో జరిగితే అప్పుడు నిజంగానే అనుభవిస్తారు. వాళ్ళూ, వాళ్ళనలా పెంచుతున్న అమ్మాబాబులు కూడా" బామ్మ మాటల్లో తను తగ్గకూడదన్న మొండితనం.

ఆంటీ మొహం మాడిపోయింది. "ఛ...అదేంటండీ పిన్నిగారూ. మీరు పెద్దవాళ్ళయి ఉండి అలా మాట్లాడొచ్చా. వయసులో ఉన్న పిల్లలు మీలాగా కాళ్ళు మునగదీసుకుని మూలన కూర్చోమంటే కూర్చుంటారా.. మీదంతా చాదస్తంగాని" అలా అంటూనే "వస్తాను వదినా" అమ్మతో చెప్పి విసు

రుగా వెళ్ళిపోయింది ఆంటీ. ఆవిడ వెళ్ళిపోయినా బామ్మ సణుగుతూనే ఉంది మనకెందుకులెండి అత్తయ్యా అని అమ్మ చెబుతున్నా వినకుండా.

★ ★ ★

ఆరోజు ఎప్పట్లాగే వరండాలో కూర్చుని రోడ్డు వైపే చూస్తున్నాడు చిన్నా. అయితే ఆ చూపుల్లో ఎప్పటి ఉత్సాహం ఆసక్తి లేవు. నిస్తేజంగా ఉందా చూపు. వాడికేం గుర్తుకువచ్చిందో మరి ఒక్కసారిగా భయంగా కళ్ళు మూసుకున్నాడు. మూసుకున్న ఆ కళ్ళ వెనుక నెలరోజుల క్రితం జరిగిన భయంకర దృశ్యం కదలాడింది. ఆరోజు ఎప్పట్లాగే సాయంత్రం నాలుగు గంటలకి స్కూల్‌నించి వస్తున్నాడు చిన్నా. వీధిలోకి అడుగుపెట్టేసరికి అక్కడి వాతావరణం గందరగోళంగా ఉంది. రోడ్డుమీద తమింటికి అయిదారిళ్ళ అవతల జనం గుంపుగా మూగి ఉన్నారు. ఓ నలుగురు పోలీసులు ట్రాఫిక్‌ను పక్కకు మళ్ళిస్తూ బిజీగా ఉన్నారు. ఏమయిందా అనుకుంటూ ఇంట్లోకి వెళ్లకుండా స్కూల్ బ్యాగ్‌తోనే అటు పరుగెత్తాడు. అక్కడి బీభత్సకరమైన దృశ్యం చూసి భయంతో వణికిపోయాడు.

సుధీర్ రోడ్డువారగా ఉన్న ఓ రాయి ప్రక్కన పడి ఉన్నాడు శవంగా. అతని తల పగిలి రక్తం మడుగులు కట్టింది. మరికొంత దూరంలో అదే పరిస్థితిలో స్కూటీ అక్క. ఆ అక్క మాత్రం బాధతో గట్టిగా మూలుగుతోంది. భయం గొలిపేలా ఉన్న ఆ మూలుగు వింటే చిన్నాకి ఒళ్ళు జలదరించింది.

ఇంతలో సుధీర్ వాళ్లమ్మ గుండెలు బాదుకుంటూ పరుగెత్తుకొచ్చింది. చెట్టంత ఎదిగిన కొడుకు కళ్లముందే కూలిపోవడం చూసిన ఆవిడ వేదనకు అంతులేకుండా ఉంది. ఆవిడనెవరూ ఆపలేకపోతున్నారు. జరిగిన ఘోరం స్కూటీ అక్కవాళ్లింట్లో ఇంకా తెలిసినట్టు లేదు. వాళ్ళెవరూ రాలేదు. ఇవన్నీ తమకలవాటే అన్నట్టు తమ పని తాము చేసుకుపోతున్నారు పోలీసులు. అంబులెన్స్ వచ్చింది. స్కూటీ అక్కను అంబులెన్స్‌లోకి ఎక్కిస్తూంటే ఆ అక్క పడిన బాధ, మూలుగులు విన్న వారెవ్వరైనా జీవితంలో మర్చిపోలేరు.

"ఒరే చిన్నా నువ్విక్కడున్నావా? ఇంట్లోకి రాకుండా ఇటొచ్చావేం పద...పద..." అంటూ లాక్కుపోయింది చిన్నా వాళ్లమ్మ.

అసలు అసలిదంతా ఎలా జరిగింది. అమ్మనడగాలంటే తిడుతుందేమో అని భయం వేసింది.

ఇంట్లోకి వెళ్లేసరికి "అందుకే అంటారు వినాశకాలే విపరీతబుద్ధిః అని. పోయేకాలం వచ్చేవాడిని ఎవరూ ఆపలేరని...ఏవైనా భూమ్మీద నడిచేవాడా? పైగా అమ్మ సపోర్టొకటి, సరదాలు...చట్టుబండలూ అంటూ..." కరాఖండిగా అంది బామ్మ.

"ఉన్నమాటే అయినా అది మాట్లాడడానికిది సమయం కాదు కదా అత్తయ్యా..."

"సమయం వచ్చింది కాబట్టే అంటున్నాను" బామ్మ మొండితనం మూర్ఖత్వం చూసి ఇంకేం అనలేక అక్కడ్నుంచి వెళ్ళిపోయింది అమ్మ.

వాళ్ల మాటల సారాంశాన్ని బట్టి చిన్నాకి అర్థమైందేమిటంటే ఎప్పట్లాగే సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ యమస్పీడ్‌గా అట్నుంచి సుధీర్, అదే స్థితిలో ఇట్నుంచి స్కూటీ అక్క వస్తున్నారట. ఎదురుగా వస్తున్న వాహనాలను పట్టించుకోకుండా ఎవరి లోకంలో వాళ్ళుండడంతో రెండు బళ్ళూ ఢీకొట్టే చివరిక్షణంలో కళ్ళు తెరచిన సుధీర్ సడెన్‌బ్రేక్ వేశాడు. అప్పటికే పరిస్థితి చేజారిపోయింది.

సడెన్ బ్రేక్ వేయడంతో అజాగ్రత్తగా ఉన్న సుధీర్ ఎగిరి అంతదూరంలో ఉన్న రాతిమీద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం, స్కూటీ అక్క బండి అదుపు తప్పి క్రింద పడిపోవడం వెంటనే వెనుకనుంచి స్పీడ్‌గా వస్తున్న లారీ అక్క కాలుమీద నుంచి వెళ్ళిపోవడం జరగిందిట.

విన్న విషయాలు చెవుల్లో మారుమోగుతుంటే, చూసిన దృశ్యాలు కళ్లముందు సినిమారీళ్ళలా తిరుగుతుంటే ఆ రాత్రి భోజనం కాదు కదా మంచినీళ్ళు కూడా తాగలేకపోయాడు. ఆ రాత్రంతా భయంతో ఉలికులికి పడుతూనే ఉన్నాడు. ఆ రాత్రే కాదు తరువాత పదిరోజుల వరకూ ఒళ్ళు తెలియని జ్వరంతో బాధపడుతూ, జ్వరం తగ్గినా నెల రోజుల వరకూ మనిషి కాలేకపోయాడు చిన్నా.

ఆరోజు వీధి వరండాలో కూర్చుని రోడ్డు వైపు చూస్తున్నాడు. కాని ఆ చూపులో ఇంతక్రితంలా ఉత్సాహం, ఆసక్తి లేవు. నిస్తేజంగా ఉంది. ఇంతలో లీలగా టిక్కుటిక్కుమంటూ కర్రల చప్పుడు వినిపించి అటు చూశాడు. స్కూటీ అక్క చేతికర్రల సాయంతో నెమ్మదిగా నడిచివస్తోంది. లీలగా వస్తున్న ఆ కర్రల టిక్కుటిక్కు శబ్దం చిన్నా చెవులకు కర్ణకఠోరమైన మోతగా వినిపించసాగింది. ఆ శబ్దాన్ని వినలేక, ఎదురుగా కనబడుతున్న దృశ్యం చూడలేక వెంటనే లేచి లోపలకు వెళ్ళిపోయాడు.

ఆ క్షణంలో చిన్నా చిన్నారి మనసులో 'తను పెద్దయింతర్వాత ఎప్పుడూ బండిమీద అదుపుతప్పిన వేగంతో వెళ్ల కూడదు. దానికంటే ముఖ్యంగా ఎట్టి పరిస్థితిలోనైనా కూడా బండి డ్రైవ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడడు' అని ఒక గట్టి నిర్ణయం జరిగిపోయింది.

★



## బంధం

కొంతమంది సినిమా తారలు ఎంతకాలమైనా ప్రేక్షకుల హృదయాలపై చెరగని ముద్ర వేస్తారు. వారిలో శ్రీదేవి ఒకరు. తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టిన ఈ తార ఇప్పుడు తన గత స్మృతుల్ని గుర్తుచేసుకుంటోంది. మొన్నామధ్య లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డుని భర్త బోనీ కపూర్‌తో కలిసి అందుకున్న ఈ తార తళుకులీనుతూ కన్పించింది. హైదరాబాద్‌తో తనకున్న 'బంధం' గురించి మాట్లాడింది. ఎన్ని అవార్డులు వచ్చినా ప్రేక్షకుల అభిమానం ముందు అవన్నీ దిగదుడుపే అని కూడా తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

